# దేని చేతను లోపరచు కొనబడనొల్లను

## (Will Not Be Mastered by Anything)

## ఉపోద్ఘాతం

"1 కొరింథీ పత్రికలో పెద్ద ఆలోచనా చర్య" అనే నాలుగవ పాఠాన్ని 2వ భాగంలో మొదటి సగం దయచేసి మరలా చూడండి. పౌలు యొక్క మొదటి పెద్ద ఆలోచనా చర్య అనేది ఈ పాఠం కొరకైన వాక్యభాగం -1 కొరింథీ. 6:12-20తో పూర్తి చేయబడి యుండవచ్చును. 2వ భాగంలోని నాలుగవ పాఠం ఉపోద్ఘాతంలో చారిత్రాత్మక మరియు సాహిత్యపరమైన విశ్లేషణ పునఃపరిశీలనను దయచేసి చూడండి. ఈ విశ్లేషణ, వివరణాత్మకశాస్త్రం (exegesis) అనే పేరు క్రింద చేయబడింది. పత్రిక స్వీకరించ బడిన చోట ఏం జరుగుతుంది మరియు గ్రంథకర్త అక్కడున్న పరిస్థితికి ఏం చెప్పాడు అనే వాటిని అర్థం చేసుకోవడానికి ఇదొక ప్రయత్నం. 3వ భాగంలో మనం వ్యాఖ్యానశాస్త్ర పనిని జరిగించుచున్నాము -అంటే ఈ కాలమందు యేసుక్రీస్తు యొక్క శిష్యులుగా ఉండగోరు ప్రజల కొరకు అవే లేఖనాలు ఏ అర్థాన్ని ఇస్తాయో తెలుసు కోవడమై యున్నది. 1 కొరింథీ పత్రికలోని మొదటి ఆరు అధ్యాయాల అభ్యాసంలో మనం నేర్చుకోగలిగే సూత్రాల సారంశ జాబితా ఈ భాగంలో చివరి పాఠమైన ఏడో పాఠంలో తెలియజేయబడుతుంది.

## పాఠం

లైంగిక దుర్నీతి అనేది బైబిలులో "పాపాల జాబితా" ఉన్న ప్రతి చోట అంటే గలతీ. 5:19-21; 1 థెస్స. 4:3-8 వంటి లేఖనాలలో పేర్కొనబడింది. ఇశ్రాయేలీయుల కోసం రాతి మీద "వ్యభిచరింపకూడదు" అని చెక్కబడిన ఆజ్ఞను దేవుడిచ్చాడు (నిర్గమ. 20:14; 34:1). మోషే ఈ ఆజ్ఞను మరింత వివరణతో పదే పదే తరచుగా 40 సం॥లు బోధించాడు (లేవీయ. 18:1-30; ద్వితీయోప. 5:1-22). అయినా, "ఇశ్రాయేలీయులు షిత్తీములో దిగియుండగా ప్రజలు మోయాబురాండ్రతో వ్యభిచారము చేయసాగిరి. ఆ స్త్రీలు తమ దేవతల బలులకు ప్రజలను పిలువగా వీరు భోజనము చేసి వారి దేవతలకు నమస్కరించిరి" (సంఖ్యా. 25:1, 2). ఈ ఒక్క పాపాన్ని బట్టి ఇరవై వేలమంది కంటే ఎక్కువగా యూదులను చంపమని దేవుడు మోషేకు ఆజ్ఞాపించాడు. విగ్రహారాధన గురించి మరియు లైంగిక దుర్నీతిని గురించి దేవుని వైఖరిని మనం తెలుసుకోవాలని యేసు కోరాడు, గనుక పౌలు వ్యాఖ్యానించాడు:

> *వారు ఆశించిన ప్రకారము **మనము చెడ్డవాటిని ఆశించకుండునట్లు** ఈ సంగతులు మనకు దృష్టాంతములుగా ఉన్నవి. జనులు తినుటకును త్రాగుటకును కూర్చుండి, ఆడుటకు లేచిరి. అని వ్రాయబడినట్లు వారిలో కొందరి వలె మీరు విగ్రహారాధకులై యుండకుడి. మరియు వారివలె మనము వ్యభిచరింపక యుందము; వారిలో కొందరు వ్యభిచరించినందున ఒక్క దినమునన యిరువది మూడు వేలమంది కూలిరి.* 1 కొరింథీ. 10:6-8.

లేఖనాలలో కొన్ని "పాపపుజాబితాలు" వృద్ధిచేయబడిన చోట, జారత్వము మరియు వ్యభిచారము అనే పాపం జరిగించబడినప్పుడు పాల్గొన్న వారిపై దురాశ నియంత్రణ గలదై యుంటుందని గమనించబడింది.

> *అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను. వారి స్త్రీలు సయితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. అటువలె పురుషులు కూడ స్త్రీయొక్క స్వాభావికమైన ధర్మమును విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు, తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి.* రోమా 1:26, 27.

కొంత మంది కొరింథీ సంఘసభ్యులు వారు తిరిగి జన్మించక ముందు ఈ తప్పిదములో పట్టబడిరి. "లోకరాజ్యం"లో ఉన్న, వెలుపటి వారు లైంగిక సంబంధాల కొరకు దేవుడిచ్చిన వారి అక్కరను తీర్చుకోడానికి ప్రయత్నించడంలో తప్పిదమైన కార్యలను జరిగించి దానిని "స్వలింగ" సంబంధము (gay relationship) అని పిలుచారు. అయినను, మన లేఖనాలలో ఉన్న సూత్రం ఏమిటంటే; "మనుష్యుడు చేయు ప్రతి పాపమును దేహమునకు వెలుపల ఉన్నది గాని జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు" (1 కొరింథీ. 6:18). ఇతర పాపాల కంటే ఈ పాపం ఎలా వివిధ ప్రతి ఫలాలను కలిగియుందో పూర్తిగా గ్రహించటానికి పౌలు ఈ లేఖన భాగంలో చేర్చిన కొన్ని సూత్రాలను గమనిద్దాం:

1. "అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయదగినవి కావు. అన్నిటి యందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని నేను దేని చేతను లోపరచు కొనబడనొల్లను" (1 కొరింథీ. 6:12).

   "అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు" అనే మాట క్రొత్త నిబంధనలో జీవ నియమ సూత్రమైయున్నదని మనం అర్థం చేసుకున్నాము (1 కొరింథీ. 9:21; రోమా 8:1, 2; గలతీ. 6:2). మోషే ధర్మశాస్త్రపు విధులను నెరవేర్చటానికి క్రైస్తవులు పాపము, మరణము మరియు ధర్మశాస్త్రము నుండి స్వాతంత్ర్యము గలవారైయున్నారు (రోమా 8:3, 4; గలతీ. 5:1). "నేను స్వతంత్రుడను కానా?" (1 కొరింథీ. 9:1) అని పౌలు అలంకారిక ప్రశ్నను అడిగాడు. స్వేచ్ఛ 5వ భాగంలో గల మన అధ్యయనాన్ని అధిగమించే సూత్రమైయున్నది.

   "వ్యభిచరింపకూడదు" అను మోషే ధర్మశాస్త్ర ఆజ్ఞను నెరవేర్చడానికి యేసు సూత్రాన్ని బోధించాడు (మత్తయి 6:27-30). వాస్తవానికి, ఒక వ్యక్తి "స్త్రీని మోహపు చూపుతో" చూస్తే

అతడు, ఆమెతో “వ్యభిచరించినట్లే.” ఈ విషయంలో జీవ నియమం యొక్క సూత్రం ఏమిటంటే, ఆమె తన భార్య కాకపోతే పురుషుడు చూడటం ప్రయోజనం కాదు. పాపము, పాపముయొక్క దురాశచేత **లోపరచబడటం**తో క్రైస్తవుల సంబంధం ఉంటుంది (యోహాను 8:34; రోమా 6:16). అయితే, ఈ సూత్రాలు స్త్రీలకు కూడా వర్తిస్తాయి; అయినా ఒక పురుషుడు ఒక స్త్రీ వైపు చూసినట్లుగా వారు ఒక పురుషుని వైపు చూడటానికి ఆసక్తిని చూపరనుకోండి. వారింకా లైంగిక సంబంధం కొరకైన వారి ఆశ వలన లోపరచబడగలరు. వారు తమ సిగ్గుమాలిన వస్త్రధారణతో పురుషుడ్ని ఆకర్షిస్తారు (1 తిమోతి 2:9, 10). ఒక యౌవన విధవరాలు తనను సంఘానికి “అవసరతలో ఉన్న విధవరాలు”గా కనుపరచుకొన్న తర్వాత ఆమె ఒంటరిగా ఉంటానని చేసుకొన్న ప్రమాణాన్ని అతిక్రమించవచ్చు (1 తిమోతి. 5:11). మన సహజ లైంగిక అవసరతను గూర్చి పౌలేమి చెప్పాడో ప్రజలందరూ తప్పక అర్థం చేసుకోవాలి; “కామతప్తులగుట కంటె పెండ్లి చేసికొనుట మేలు” (1 కొరింథీ. 7:9). వాస్తవానికి లైంగిక వాంచ ఒక బలమైన కోరిక, ఇది సాతానుకు తెలుసు. పతనమైన మానవుని దురాశలను ప్రేరేపించటానికి వాడు అనేక కార్యక్రమాల ద్వారా పనిచేస్తున్నాడు. యేసుక్రీస్తు ద్వారా క్రైస్తవులకు తేబడిన కృప మరియు సత్యము “ఇంద్రియ లోలతను అడ్డగించు విలువగలవై” యున్నవి. ఇతర మతాలకు ఏ విలువ లేదు (కొలొస్స 2:23). “అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము కలదు గాని అన్నియు చేయ దగినవి కావు” అని పౌలు జీవనియమ సూత్రాలను మనకిచ్చాడు.

2. ప్రశ్న ఏమిటంటే, లైంగిక దుర్నీతి సంబంధాలు అనేవి వేరొక కోరికను కలిగించ కుండా మానవుని లైంగిక కోరికను సంతృప్తిపరుస్తాయా? “మనం ప్రయత్నించి చూద్దాం” అని లోకజ్ఞానం చెప్తుంది. దేవుడు అంటున్నాడు, “వివాహబంధానికి బయట నీవు లైంగికత్వంతో ప్రయోగం చేయకముందే చెప్తున్నా అదేమిటంటే ప్రతి ఒక్కరూ కాకపోయినా, ఎవరో ఒకరు మరియు నీవు దానివలన తప్పక బాధనొందుతారు.” పౌలు వ్రాసిన దానిని దయచేసి గమనించండి, “వారిద్దరు (లైంగిక సంబంధంలో) ఏకశరీరమై యుందురు” (1 కొరింథీ. 6:16). తన తండ్రియైన దేవుడు ఆది. 2:4లో ప్రస్తావించిన దానిని యేసు మత్తయి 19:5లో ప్రస్తావించెనని పౌలు ప్రస్తావించాడు. ఏకమై యుండు వివాహ నిబంధన దేవుని చేత ఎలా నియమించబడిందో యేసు వివరించాడు. కుటుంబమును అభివృద్ధి చేయుటకు వివాహము అనేది ఒక పురుషుడు మరియు ఒక స్త్రీ యొక్క మనస్సు, హృదయం మరియు మనస్సాక్షికి సంబంధించి బద్ధులుగా చేయటమై యున్నది, అలాగే వివాహంలో ఒకరి శరీరాలు ఒకరికి బద్ధులుగా ఉండటమైయున్నది. ఇదే మన తరువాత పాఠం. 1 కొరింథీ. 7:3-5 చూడండి. వారు వివాహం చేసుకున్నా చేసుకోకపోయినా లైంగిక సంబంధములో ఇద్దరు ఏకశరీరముగా మారతారు. ఎందుకని వివాహానికి బయటి లైంగిక సంబంధం మన శరీరాలకు వ్యతిరేక పాపంగా ఉన్నది మరియు మరొకటి లేదు? “వివాహ పానుపు” బయట లైంగిక సంబంధం ఇద్దరి శరీరాలకు విరుద్ధమైన పాపము. పరిశుద్ధాత్మ వలన పౌలు ఉందని చెప్పాడు. అయితే ఎందుకని అనేది మనం తెలుసు కోగోరుతున్నాం. యేసు బోధ కొరకైన సందర్భము క్రైస్తవుల నాలుగు సామర్థ్యాలు. దయచేసి 2 భాగం, ఒకటవ పాఠాన్ని చూడండి. దేవుడు మనల్ని ఎలా సృజించాడు అనే దానిని గూర్చి మనం పూర్తిగా అర్థం చేసుకోవాలని ఆయన కోరుతున్నాడు. మనం వినాల్సిన అవసరత ఉంది, ఎందుకంటే “ఒకడు తనకేమైనను తెలియుననుకొని యుంటే, తాను తెలిసికొన వలసినట్టు ఇంకను ఏమియు తెలిసికొనినవాడు కాడు” (1 కొరింథీ. 8:2).

3. “దేహము జారత్వము నిమిత్తము కాదు గాని, ప్రభువు నిమిత్తమే; ప్రభువు దేహము నిమిత్తమే” (1 కొరింథీ. 6:13). జారత్వము అనేది మన స్వంత దేహాలకు వ్యతిరేక పాపంగా ఎలా ఉందో అర్థం చేసుకొనుట కొరకైన సందర్భమే పైన చెప్పబడిన సూత్రాలతో పాటు క్రింద ఉన్న వేదాంతము; అదే విధంగా మిగిలిన పాపాలు దేవునికి మరియు ఇతర ప్రజలకు వ్యతిరేక పాపాలైయున్నవి.

   ఎ. “మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహించబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా?” (1 కొరింథీ. 6:19). మన దేహము దేవుడు భూమి మీద తన ప్రజల మధ్య నివసించు ఆయన స్థలమైయున్నది. పాపుల్ని విడిపించి అంతరంగ పురుషునిలో ఒక శుద్ధమైన స్థలాన్ని సృష్టించడానికి యేసుక్రీస్తు రక్తబలి అవసరమయ్యింది. దేవుడు తన పరిశుద్ధాత్మ మూలంగా నివసించు స్థలం అంతరంగ పురుషుడే. యేసు తన స్వంత దేహానికి వ్యతిరేకంగా ఎన్నడూ పాపం చేయలేదు; కాబట్టి, “ఎందుకనగా మనమాయనయందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మనకొరకు పాపముగా చేసెను” (2 కొరింథీ. 5:21).

   బి. “మీరు మీ సొత్తు కారు, విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి” (1 కొరింథీ. 6:20). మనం “నీతికి దాసులు”గా మారతాం (రోమా 6:17; 1 కొరింథీ. 7:22, 23).

   సి. “మీ దేహములు క్రీస్తునకు అవయవములైయున్నవని మీరెరుగరా?” ఇది కొరింథీయులకు తెలుసు. వారు ఈ గొప్ప తలంపును ధ్యానం చేయాలని పౌలు కోరాడు. ఒక క్రైస్తవుడు దేవుని వివాహ నిబంధనకు బయట వేరే వ్యక్తితో దేహానికి దేహాన్ని ఎలా కలుపగలడు?

ముగింపు సులభం, ఒక క్రైస్తవుని దేహం మరణానికి లోనయ్యేదిగా ఉన్నప్పటికినీ, అది యేసు రక్తము వలన పరిశుద్ధమైనదిగా తీర్చబడెను (1 కొరింథీ. 7:34; 2 కొరింథీ. 7:1; రోమా

8:10). ఇది అతని లేక ఆమె నీతి సాధనమైయున్నది (1 పేతురు 2:24). ఇది లైంగిక దుర్నీతి నిమిత్తము కాదు. మనం మన దేహాల ద్వారా మన "మనస్సులు మరియు తలంపుల"లో ఉన్న సమాచారాన్ని అందించుటకు మన దేహాలను ఉపయోగిస్తాము కాబట్టి క్రైస్తవులు దేహాలకు వ్యతిరేకముగా పాపం చేయరు (1 కొరింథీ. 1:10; యాకోబు 2:12, 13). వాస్తవమైతే, యేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా, దేవుని దయవలన మన అంతరంగ పురుషుడు పవిత్ర పరచబడ్డాడు, మన శరీరంద్వారా మనం క్రియ జరిగించుటకు, మాట్లాడుటకు మనకు శుద్ధమైన దేహం అవసరం (యాకోబు 2:12). మన నూతన జన్మలో క్రైస్తవుల దేహాలు కూడ క్రీస్తు రక్తంద్వారా కడుగబడ్డాయి. మన దేహాలు "పరిశుద్ధాత్మకు ఆలయం."

ఒక క్రైస్తవుడు లింగభేదమున్న మరొక క్రైస్తవ వ్యక్తిని వివాహం చేసుకున్నప్పుడు, వారి లైంగిక కార్యము వారి ఒక్కొక్కరిలో ఉన్న బలమైన అవసరతను తీరుస్తుంది. అలాగే ఇది వారు సాధించుటకుగల వారిరువురి అవసరతలను తీర్చవచ్చును. వారి లైంగిక కార్యం దేవుని రాజ్యంలో మరొక బిడ్డ ఉండునట్లు ఫలమివ్వవచ్చును (ద్వితీయోప. 28:4, 11, 12).

*మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమైయున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. -నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలైయుందురు.2 కొరింథీ. 6:14-16.*

## చర్చ కోసం ప్రశ్నలు

1. యేసుక్రీస్తు శరీరానికి (సంఘానికి) బయట ఉన్న పరిపక్వతగల ప్రజల మానసిక వాతావరణాన్ని ఆలోచించునిమిత్తం మూడవ భాగం, నాలుగవ పాఠంలోని చార్టు తెలియజేయబడింది. ఉనికిలో ఉన్నవాటిని మరియు శక్తులను, కనిపెట్టిన సంగతులను పరిగణించిన తర్వాత లోకరాజ్యంలో నివసించుచున్న ప్రజల సంస్కృతి వారి భవిష్యత్తు సంవత్సరాలలో వృద్ధి చెందటం గాని లేదా క్షీణించటం గాని జరుగుతుందని మీరు నమ్ముతారా?
2. ఒక వ్యక్తి తన వృద్ధిపొందించు స్థానంలో మూలకాలలో పని కలిగియుండడానికి అతనిలోనే ఉండి తనకు ఒత్తిడి తెచ్చే శక్తులు ఏమిటి?
3. తమ లైంగిక అక్కరల కోసం సంతృప్తిని వెదికే పరిపక్వత గల ప్రజల సహజమైన కోరికలను మనం ఈ పాఠంలో చూస్తాం. సున్న నుండి పది వరకున్న ఒక కొలబద్దపై, లోక రాజ్యంలో జీవించే ప్రజలు ఈ బలమైన స్వాభావిక అవసరత కొరకు నిలిచి యుండే సంతృప్తిని పొందటానికి వారు ఎన్నుకొను మార్గాలలో వారెంత బాగా సాధించారని మీరు భావిస్తారు?
4. అతనికి లేక ఆమెకి "దేవుడిచ్చిన" లైంగిక అవసరతను తీర్చుకోవడానికి చెడ్డ కార్యక్రమాన్ని ఎంచుకొను మానవుల ప్రతిఫలాన్ని గూర్చి బైబిలు చరిత్ర అంతటిలో ఎంతవరకు శ్రద్ధ నిలుపబడింది?
5. తమ లైంగిక అక్కరల కొరకు సంతృప్తిని పొందటానికి స్వలింగ (same gender) ప్రజల్ని వెదికే వారిని గుర్తించటానికి పాశ్చాత్య ప్రపంచం "స్వలింగ" (gay) అనే పదాన్ని ఎంచుకుంది. ఈ రకమైన విషయమై రోమా 1:26,27లో పౌలు ఉపయోగించిన పదం ఏమిటి?
6. లైంగిక సంతృప్తిని సాధించడానికి కొంత మంది కొరింథీ సంఘసభ్యులు గతంలో పలు రకాల మార్గాలను ప్రయత్నించారు. వారి విఫల కార్యక్రమాల శిక్షల నుండి వారెలా విడుదలను పొందారు?
7. "జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు" అని పౌలు చెప్పిన మాటను మనం అర్థం చేసుకోవడానికి సహాయం చేయునట్లు మన వాక్య భాగంలో గమనించబడిన కొన్ని అంశాలను పేర్కొనండి.
8. ఒకవేళ వాస్తవానికి, "అన్నిటియందు నాకు స్వాతంత్ర్యము" ఉంటే, నా స్వాభావిక అక్కరలను తీర్చుకోడానికి విజయవంతమైన కార్యక్రమాన్ని ఎంచుకొను నిమిత్తం నాకు త్రోవ చూపేవి ఏమిటి?
9. జారత్వము అనేది దానిని జరిగించువారి సొంత శరీరానికి వ్యతిరేకమైన పాపమని మనం అర్థం చేసుకోవడానికి దేవుని వివాహ నిబంధన నుండి చెప్పబడే వాక్యాలు మనకెలా సహాయపడ్డాయి.
10. 1 కొరింథీ. 1:21; రోమా 1:18, 21 నుండి మనం అర్థం చేసుకునేది ఏమిటంటే ప్రజలు దేవుణ్ని తెలుసుకోలేదు గనుక వారి జీవితాలలో లైంగిక దుర్నీతి ఒక సాధకంగా మారిపోయింది, వారొకవేళ తెలుసుకున్నా, వారు ఆయన్ని మహిమ పరచటంలో విఫలమయ్యారు. ఇలా జరుగవలెనని ఎందుకు ఆశించబడాలి?
11. సాధించుటకు సృష్టింపబడిన క్రైస్తవుని శరీరం కొరకు కొన్ని కార్యక్రమాల జాబితా వ్రాయుము.
12. ఒకానొక పరిస్థితిలో సమ్మతించిన భాగస్వాముల మధ్య లైంగిక సంబంధము అనేది వారిరువురి శరీరాలకు వ్యతిరేక పాపంగా ఉంటుంది; అయినను, ఇదే విషయం ఇదే జంట మధ్య ఒక విభిన్న పరిస్థితిలో జరిగినప్పుడు, అది ఆశీర్వాద కరంగా ఉంటుంది. దైవ జ్ఞానముతో ఆ తేడా ఏమిటని మనం చెప్పగలం?

13. "జారత్వము చేయువాడు తన సొంత శరీరమునకు హానికరముగా పాపము చేయుచున్నాడు" అని పౌలు చెప్పిన మాట మనకు తేటగా అర్థం కావడానికి 3వ సంగతి క్రింద నున్న ఎ, బి మరియు సి యొక్క సారాంశం ఎలా సహాయం చేస్తుంది?

14. "అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి" అని పౌలు చెప్పినప్పుడు, ఒక స్త్రీ పురుష వివాహాన్ని అతడు దానిలో చేర్చాడని మనం ముగించగలమా?